# ప్రస్తుతం లభిస్తున్న యాంటీరిట్రోవైరల్ ఔషధాల వినియోగం

## విభాగం బి: సంకళణ చికిత్స, ప్రోటియేజ్, ఫ్యూజన్ మరియు ఇంటిగ్రేజ్ ఇన్హిబిటర్స్



| | ఔషధం | రోజువారి వేసుకునే మాత్రలు (పెద్దలకు) | ఏ విధంగా వేసుకోవాలి మరియు ఏవిధంగా భద్రపరచాలి | దుష్ఫలితాలు | వివరణ |
|---|---|---|---|---|---|
| సంకళణ చికిత్స | అట్రిప్లా (ఎమిట్రిసిటబైన్ + టెనోఫోవీర్ + ఎఫోవిరెంజ్ | 1(600 మి గ్రా ఎఫావిరెంజ్ + 200 మిగ్రా ఎమిట్రిసిటబైన్ + 300 మి గ్రా టెనోఫోవీర్ | నిద్రపోయే ముందు ఏమి తిన కుండా వేసుకోవాలి | స్పష్టమైన స్వప్నాలు, మనోవ్యాకులత, దద్దులు, వికారం, తలతిరుగుట, నీళ్లవిరేచనాలు, తలనొప్పి, నిద్రలేమి, వాంతులు, ఆకలిలేకపోవుట | మారిజోనా మత్తు మందు పరీక్షలో ఫాల్స్ పాజిటివ్ ఫలితం వస్తుంది. |
| ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ | అంప్రినావీర్ (అజినరేస్) | 16 (150 మిగ్రా : 8.2×/ ప్రతిరోజు, రిటనోవీర్‌తో కలిపివాడుట కూడా ఆమోదం పొందింది | ఆహారం తీసుకోనిగాని తీసుకోక ముందుగాని మాత్రలు వేసుకోవచ్చు. కొవ్వు అధికంగాయున్న భోజనాన్ని మానివేయాలి. యాంటీ యాసిడ్ తీసుకున్న గంటలోపు మాత్రలు వేసుకోకూడదు. | వికారము, నీళ్ల విరేచనాలు, వాంతులు, దద్దులు, నోటి చుట్టూ మొద్దుబారుట, పొత్తి కడుపులో నొప్పి. | ప్రోట్రియేజ్ ఇన్హిబిటర్స్ ఇతర సాధారణ ఔషధాల లాగానే కాలేయం యొక్క జీవక్రియల వలన తయారు అవు తాయి. మీరు వేసుకొనే మందుల వలన రక్తములోని ఔషధాల మోతాదు పెరుగుట గాని లేక తగ్గుట గాని సంభవించవచ్చు. ఔషధాల మధ్య జరిగే పరస్పర చర్యల వలన ఔషధాల మోతాదు తగ్గిపోవచ్చు. అందుచేత సమర్థవంతంగా పనిచేయకపోవచ్చు. లే దా మోతాదు పెరిగి కొన్ని సందర్భాలలో మరణానికి కారణం కావచ్చు కావున డాక్టరు గారికి మీరు వేసుకొనే అన్ని మందుల గూర్చి మీ వైద్యునికి తెలుసును లేదో రూఢీ చేసుకోండి. |
| | అటజనావీర్ (రెయటాజ్) | 2(200 మిగ్రా :యాంటి రిట్రోవైరాల్ చికిత్స ఈ మధ్యనే ప్రారంభిస్తే రోజుకు ఒకే సారి 2 మాత్రలు చొప్పున లేదా 3(150మిగ్రా : 2+1,100మిగ్రా రిటోనోవీర్ రోజుకు ఒక్కసారి) | ఆహరంతో వేసుకోవాలి. | పైత్యరసము (బైలురూబిన్) పెరుగుతుంది. వాంతులు, వికారము, తలనొప్పి, దద్దులు ఏర్పడుతాయి. కడుపునొప్పి, నీళ్ల విరేచనాలు, కాళ్ళు చేతుల పై చీమలు బారి నట్లుండుట, మానసికంగా కృంగిపోవుట, గుండె కొట్టుకొనుటలో మార్పు. | |
| | దరునావీర్ (ప్రెజిస్టా) | 6(300మిగ్రా) 2+1 రిటోనోవీర్ రోజుకు రెండుసార్లు లేదా 4(600మిగ్రా)+1 రిటోనోవీర్ రోజుకు రెండుసార్లు) | ఆహరంతోబాటుగా తీసుకోవాలి | నీళ్ల వీరేచనాలు, వికారము, తలనొప్పి, జలుబు, కొందరిలో చర్మముపై దద్దులు రావచ్చు. అరుదుగా ఈ దద్దులు తీవ్రరూపంలో యుండవచ్చు. | |
| | పోసమ్ప్రెనావీర్ (లెక్సివా) | 400 (700మిగ్రా :2 రోజుకు రెండుసార్లు లేదా 4(700 మిగ్రా), 2+2 రిటనోవీర్ రోజుకు ఒకసారి : లేదా 700 మిగ్రా 1+1 రిటనావీర్ రోజుకు రెండు సార్లు | ఆహారపు ప్రత్తి బంధకాలు ఏమీలేవు. | వికారము, నీళ్లవిరేచనాలు, వాంతులు, దద్దులు, నోటి చుట్టు మొద్దు బారినట్లు ఉండుట, పొత్తి కడుపులో నొప్పి. | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | ఇండినావీర్ (క్రిక్సివాన్) | 6(400 మిగ్రా : ప్రతి 8 గంటలకు రెండు, 3×/ప్రతిరోజు వేసుకోకూడదు) లేదా 9(333 మిగ్రా ప్రతి 8 గంటలకు 3 మాత్రలు చొప్పున). | పరిగడుపున గాని లేదా తక్కువ కొవ్వుతో కూడిన అల్పాహారము తీసుకున్న తర్వాత, చాలా నీరు తాగాలి. చల్లని ప్రదేశంలో పొడిగా ఉండేలా మందులను నిలువ ఉంచుకోవాలి. | తలనొప్పి, వికారం, పొత్తి కడుపులో నొప్పి. మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడవచ్చు. | |
| | లోపినావీర్ / రిటొనావీర్ (కలెట్రా) | 4(200మిగ్రా) లోపినా వీర్+50 మిగ్రా రిటనావీర్: 2,2×/ ప్రతిరోజు | ఆహారపు ప్రతి బంధకాలు ఏమీలేవు ఆహారముతో నీరు,అధికంగా తీసుకోవాలి. గది ఉష్ణోగ్రత వద్ద మందులను నిలువ ఉంచాలి. | నీళ్ల విరేచనాలు, అలసిపోవుట, తలనొప్పి, వికారము | |
| | నెల్ఫినావీర్ (విరాసెప్ట్) | 9(250మిగ్రా : 3,3×/ ప్రతిరోజు) లేదా 10(5,2×/ ప్రతిరోజు) లేదా 4(625 మిగ్రా : 2,2×/ ప్రతిరోజు) | ఆహారముతోగాని అల్పాహారం తోగాని వేసుకోవాలి. | నీళ్లవిరేచనాలు, వికారము, గ్యాస్, పొత్తి కడుపులో నొప్పి, బలహీనత | |
| | రిటొనావీర్ (నార్‌వీర్) | 12(100 మిగ్రా : 6.2×/ప్రతిరోజు) ఇతర ప్రోటియేజ్ ఇన్హిబిటర్స్ సామర్థ్యాన్ని పెంచుటకు తక్కువ మోతాదులో తీసుకోవాలి. | అవకాశముంటే ఆహారంతో బాటుగా తీసుకోవాలి. రిఫ్రజిరేటర్‌లో భద్రపరుచుకోవాలి డిడియల్ తీసుకొన్న 2 గంటలకు తీసు కోవాలి. | వికారము, వాంతులు, నీళ్ల విరేచనాలు, నోటి చుట్టు చీమలు బారినట్టు యుండుట మొద్దు బారినట్లు యుండుట. | |
| | సాక్వినావీర్ (ఇన్‌విరేస్) | 6(500 మిగ్రా: 2+1, 100 మిగ్రా రిటొనావీర్, 2×/ప్రతిరోజు | భోజనానంతరముగాని లేక ఎక్కువ అల్పాహారం తీసుకొన్న 2 గంటలలోపు వేసుకోవాలి. వేడి వాతారవరణంలో మందులను రిఫ్రజిరేటర్‌లో భద్రపరుచుకోవాలి. | కొద్దిగా వికారం, నీళ్లవిరేచనాలు, పొత్తి కడుపులో ఇబ్బంది. | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | టిప్రనావీర్ (ఆప్టివస్) | 8(250మిగ్రా : 2+2 రిటోనావీర్, రోజుకు రెండుసార్లు) | ఆహారంతోపాటుగా వేసుకోవాలి. రిఫ్రజిరేటర్‌లో లేదా గది ఉష్ణోగ్రత వద్ద 60 రోజుల వరకు నిలువ ఉంచవచ్చు. | నీల్ల విరేచనాలు, దద్దులు వికారం, వాంతులు, కడుపు నొప్పి, అలసిపోవుట, తలనొప్పి కాలేయపు సమస్య తీవ్రమగుట. | |
| | | | | | |
| ఫ్యూజన్ ఇన్హిబిటర్స్ | ఎన్ఫువిర్‌టైడ్ (ఫూజియాన్) | ప్రతిరోజు 2 ఇంజెక్షన్‌లు పెద్దలకు 90 మిగ్రా ప్రతి ఇంజెక్షన్ | ఆహారపు ప్రతిబంధకాలు ఏమిలేవు | ఎక్కడైతే ఇన్‌జెక్షన్ ఇవ్వబడిందో అక్కడ చర్మముపై దద్దులు, ఎరుపుగా మారుట నుండి మొదలుకొని దురద మరియు గడ్డకట్టుట వరకు మరియు దురద. | |
| | మరావిరాక్ (సెల్‌జెంట్రీ, సెల్‌సెంట్రీ) | 1 లేదా 2 మాత్రలు ప్రతిరోజు 150 లేదా 300 మిగ్రా మాత్రలు | ఆహారపు ప్రతిబంధకాలు ఏమిలేవు | దగ్గు, జ్వరము, అప్పర్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్, దద్దులు, కండరాల నొప్పి, పొత్తికడుపులో నొప్పి, తలతిరుగుట, కాలేయపు సమస్యలు | ఇతర మందుల వాడుకను బట్టి మోతాదు మారుతుంది. |
| | | | | | |
| ఇంటిగ్రేజ్ ఇన్ హిబిటర్స్ | రాల్టెగ్రావీర్ (ఐసెన్‌ట్రెస్) | 2 మాత్రలు (1, 2×/ ప్రతిరోజు ) | ఆహారపు ప్రతిబంధకాలు ఏమిలేవ | | |

**సాధారణంగా వాడే ప్రతి ఔషధంను ఈ మాత్రల సంఖ్య తెలుపుతుంది. అయినప్పటికి వైద్య నిపుణులు యాంటీ రిట్రోవైరల్ మందులను కొత్త పద్ధతులలో కలుపుతున్నారు. ఈ కొత్త కలయికలలో ఔషధాలు తక్కువ లేదా ఎక్కువ మోతాదులలో యుండుటకు అవకాశమున్నది.**

**ఇది న్యూమెక్సికో ఎయిడ్స్ ఎడ్యుకేషన్స్ అండ్ ట్రైనింగ్ సెంటర్ యొక్క ప్రాజెక్ట్, నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసన్ పాక్షిక ఆర్థిక సహాయం అందిస్తుంది.**
**ఫ్యాక్ట్ షీట్స్ www.aidsinfonet.org నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.**

**నవరించిన వ్రాసిన తేది: 12 ఏప్రిల్, 2008**